APTEL /25/A2478

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 46 గుంటూరు, ఆదివారం 26- 10 - 2025 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు


కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## కర్నూలు బస్సు ప్రమాదంలో

# కీలక మలుపు



**కర్నూలు, క్రైమ్ కౌంటర్ న్యూస్ : అక్టోబర్ 25 :** కర్నూలు జిల్లా లోని కల్లూరు మండలం చిన్నటేకూరు దగ్గర నిన్న(శుక్రవారం) ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో వేమూరి కావేరి సంస్థకి చెందిన ప్రైవేట్ ట్రావెల్స్ ఏసీ బస్సులో ప్రయాణిస్తున్న 19 మంది ప్రయాణికులు మృతిచెందారు. ఈ ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. అయితే ఈ బస్సు ప్రమాదం లో మరో కీలక మలుపు చోటు చేసుకుంది. బైక్, బస్సు ప్రమాదం వేర్వేరు ఘటనలుగా కర్నూలు జిల్లా పోలీసులు గుర్తించారు. ఈ బస్సుని ఢీకొనడానికి ముందే శివశంకర్ బైక్‌కి ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ప్రమాద సమయంలో బైక్‌పై శివశంకర్, ఎర్రిస్వామి అనే ఇద్దరు వ్యక్తులు ప్రయాణించారని పోలీసులు గుర్తించారు. రెయిలింగ్‌ను ఢీకొట్టి శివశంకర్ బైక్‌తో సహా రోడ్డుపై పడ్డారని చెప్పుకొచ్చారు. ఈ ఘటనలో తీవ్రగాయాలతో స్పాట్‌లోనే శివశంకర్ మృతిచెందాడని తెలిపారు. ఈక్రమంలో శివశంకర్ బైక్‌ను పక్కకు లాగడానికి ఎర్రిస్వామి ప్రయత్నించాడని వివరించారు.అదే సమయంలో బైక్‌ను కావేరి బస్సు ఢీకొట్టిందని చెప్పుకొచ్చారు. బైక్‌ను కావేరి బస్సు ఈడ్చుకెళ్లడంతో మంటలు వ్యాపించాయని తెలిపారు. మంటలు ఒక్కసారిగా వ్యాపించి ఈ బస్సు దగ్ధమైందని వెల్లడించారు. అయితే ఈ ఘటనలో ఎర్రిస్వామి స్వల్పగాయాలతో తప్పించుకున్నాడని అన్నారు. ఎర్రిస్వామి స్టేట్‌మెంట్ ఆధారంగా ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు కర్నూలు జిల్లా పోలీసులు పేర్కొన్నారు.



# ఏపీకి 'మొంథా' తుఫాను ముప్పు

**క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 25 :** అక్టోబర్ 26, 27, 28, 29 తారీఖులు. రౌండప్ చేసిపెట్టుకోండి.. ఆదివారం నుంచి నాలుగురోజులు ఏపీకి రెయిన్ టెర్రర్..! ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం ప్రస్తుతం వాయుగుండంగా మారింది. తర్వాత తీవ్ర వాయుగుండంగా, తుఫానుగా బలపడబోతోంది. దీనికి మొంథా తుఫానుగా నామకరణం చేశారు. మొదటి రెండురోజులు సాధారణ అలర్ట్.. తర్వాతి రెండురోజులు రెడ్ అలర్ట్ తప్పదంటోంది

ఏపీ, ఒడిషా మధ్య దోబూచులాడిన వాయుగుండం కదలికలపై ప్రస్తుతానికి ఓ స్పష్టతైతే వచ్చింది. మొంథా తుఫాన్ ఎక్కడ తీరం దాటినా.. ఆంధ్రప్రదేశ్ మీద పంజా విసరడం ఖాయంగా కనిపిస్తోంది. విశాఖ నుంచి తిరుపతి వరకు, ఉత్తర-దక్షిణ కోస్తా జిల్లాలన్నిటికీ రెయిన్ ఎలర్ట్ జారీ ఐంది. తుఫాన్‌గా మారాక.. 27, 28 తేదీల్లో ఏపీలో తుఫాన్ ఎఫెక్ట్ ఎలా ఉందో తెలుసుకుందాం

అక్టోబర్ 27వ తేదీ ఆరు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ ఐంది. బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, తిరుపతి.. ఈ జిల్లాల్లో అత్యధికంగా 22 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది.ఇక కోనసీమ, వెస్ట్ గోదావరి, క్రిష్ణా, గుంటూరు, పల్నాడు, నంద్యాల, చిత్తూరు జిల్లాల్లో ఆరంజ్ ఆలర్ట్ జారీ ఐంది. ఇక్కడ 12 నుంచి 22 సెం.మీ వరకు వర్షపాతం నమోదయ్యే ఛాన్సుంది.

అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎన్టీయార్, కర్నూలు, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ ఐంది. ఇక్కడ ఒక మోస్తరు నుంచి భారీవర్షాలు కురుస్తాయి. ఇది 27వ తేదీ పరిస్థితి.

ఇక 28 వతేదీ తీవ్రతుఫానుగా మారే సమయానికి ప్రభావం పెరిగి, వాన దంచికొట్టబోతోంది. మొత్తం 10 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ ఐంది. కాకినాడ, ఈస్ట్, వెస్ట్ గోదావరి, కోనసీమ, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, కడప జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయి.

అల్లూరి, అనకాపల్లి, నెల్లూరు, తిరుపతి, నంద్యాల జిల్లాలకు ఆరంజ్ ఎలర్ట్ ఉంది. ఇక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయి.

శ్రీకాకుళం, పార్వతీపురం, విజయనగరం, కర్నూలు, అనంతపురం, సత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ఉంది. ఇక్కడ కూడా 28వ తేదీ ఒక మోస్తరు వానలు కురుస్తాయి

2లో

## తుఫాన్ ఎఫెక్ట్..

**అమరావతి, క్రైమ్ కౌంటర్ న్యూస్ : అక్టోబర్ 25 :** కాకినాడ జిల్లాలో సముద్ర తీరం ఉన్న తుని, పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్ నియోజక వర్గాలతోపాటు తాళ్ళరేవు మండలంపైనా తుపాన్ ప్రభావం ఎక్కువగా ఉండబోతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ విషయంపై చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "తుపానుపై ప్రజలను అప్రమత్తం చేయండి. జిల్లా వ్యాప్తంగా తీరం వెంబడి ఉన్న గ్రామాల ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోండి. తుపాను షెల్టర్లలో ఆహారం, ఔషధాలు, పాలు లాంటివన్నీ సమకూర్చి ఉంచండి. వాతావరణ శాఖ హెచ్చరికలకు అనుగుణంగా అన్ని విభాగాలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల, పోలీస్, అగ్నిమాపక శాఖలతోపాటు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఉప్పాడ సమీపంలో తీరం కోతకు గురయ్యే ప్రాంతంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే మత్స్యకారులను అప్రమత్తం చేయండని స్పష్టం చేశారు. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై ఆరా తీశారు.

2లో



## ఆస్ట్రేలియా పర్యటనపై లోకేష్ ఆసక్తికర ట్వీట్

**అమరావతి, క్రైమ్ కౌంటర్ న్యూస్ : అక్టోబర్ 25 :** రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ విదేశీ పర్యటన కొనసాగింది. ఏడు రోజుల పాటు ఆస్ట్రేలియాలో పర్యటించిన లోకేష్.. వివిధ సంస్థలు, యూనివర్సిటీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలంటూ ఆహ్వానించారు. ఇక నేటితో లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన ముగిసింది. దీనిపై మంత్రి సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ఆస్ట్రేలియా పర్యటనపై పలు ఆసక్తికర విషయాలు తెలియజేశారు. యూనివర్సిటీలు, ప్రముఖ పరిశ్రమల ప్రతినిధులను కలిశానని... ఎన్నో విషయాలను నేర్చుకున్నానని లోకేష్ వెల్లడించారు



లోకేష్ ట్వీట్...

'ఆస్ట్రేలియాలో నాలుగు నగరాల్లో జరిగిన నా 7 రోజులు పర్యటన ఇంతటితో ముగిసింది. యూనివర్సిటీలు, ప్రముఖ పరిశ్రమలు, భారత్ %-% ఆస్ట్రేలియా మండళ్లు, సముద్ర ఆహార సంస్థలు, క్రీడా కేంద్రాలు ు ప్రతి చోటా చాలా విషయాలు నేర్చుకున్నాను. %వి%2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ వైపు సాగుతున్న ఈ సమయంలో, మన శ్రామిక శక్తి మరింత బలోపేతం చేయడానికి ఉన్న అవకాశలు పరిశీలించాను. పరిశోధన, అభివృద్ధి నైపుణ్యాలు పెంపొందించుకోవడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాను. క్రీడలను కూడా ఆర్థికాభివృద్ధి దిశగా తీసుకెళ్లే పెద్ద అవకాశంగా నేను చూస్తున్నాను. ఈ పర్యటన నుంచి ఎన్నో కొత్త అనుభవాలు, ఆలోచనలు తీసుకువెళ్తున్నాను. ఇవి త్వరలో ఆంధ్రప్రదేశ్‌కు ఉపయోగపడే భాగస్వామ్యాలుగా మారతాయని నమ్ముతున్నాను' అంటూ మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు.

## మరో పథకం ప్రారంభించిన ఏపీ ప్రభుత్వం..

**అమరావతి, క్రైమ్ కౌంటర్ న్యూస్ : అక్టోబర్ 25 :**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో పథకం ప్రారంభించింది. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం – స్త్రీ శక్తి పథకం, విద్యార్థులకు తల్లికి వందనం, రైతులకు అన్నదాత సుఖీభవ వంటి పథకాలను అమలు చేస్తున్న ఏపీ ప్రభుత్వం.. ఇప్పుడు విదేశాల్లో ఉన్న ప్రవాసాంధ్రుల కోసం ఓ పథకం తీసుకువచ్చింది. ప్రవాసాంధ్రుల సంక్షేమం, అభివృద్ధి, భద్రతలో భాగంగా ప్రవాసాంధ్ర భరోసా బీమా 2.0 పథకం ప్రారంభించింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. ఏపీఎన్ఆర్టి సొసైటీ ద్వారా ఈ పథకాన్ని అందిస్తోంది. దుబాయ్ పర్యటనలో సీఎం నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకాన్ని ప్రారంభించారు. ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకం విదేశాల్లోని ఆంధ్రప్రదేశ్ ఉద్యోగులు, వలస కార్మికులు, విద్యార్థుల




కోసం ప్రవేశపెట్టారు.

ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకం ద్వారా విదేశాల్లో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ ఉద్యోగులు, విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ పథకం కింద బీమా చేయబడిన వ్యక్తి ప్రమాదవశాత్తూ మరణించినా.. ఒక వేళ శాశ్వత అంగవైకల్యం కలిగినా.. వారికి ప్రభుత్వం నుంచి 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తారు. ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ నుంచి విదేశాలకు వెళ్లిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల మధ్య వయసు కలిగిన విదేశాల్లో ఉంటున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఉద్యోగులు,

2లో

## వారి విమర్శలను గట్టిగా తిప్పికొడతాం:

**అమరావతి, క్రైమ్ కౌంటర్ న్యూస్ : అక్టోబర్ 25 :** ఉమ్మడి కృష్ణ జిల్లా కూటమి నేతల సమావేశం ముగిసింది. స్థానిక సంస్థల ఎన్నికలే అజెండాగా ఈ భేటీ జరిగింది. నియోజకవర్గాల సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలవాలని నేతలు నిర్ణయించారు. మాజీ మంత్రులు పేర్ని నాని , జోగి రమేష్‌ల విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని... ఇక నుంచి వైసీపీ నేతల విమర్శలపై ఉమ్మడి జిల్లా నేతలతో సమష్టిగా ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం ఇప్పటి నుంచి సిద్ధం చేసుకోవాలని కూటమి నేతలు నిర్ణయించారు. సమావేశం అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. ప్రభుత్వం గత సంవత్సన్నర కాలంగా చేస్తున్న అభివృద్ధిపై రాబోయే కాలంలో చేసే కార్యక్రమాల గురించి సమావేశమైనట్లు వెల్లడించారు. వైసీపీ గతంలో చేసిన అక్రమాలన్నింటినీ బయటకు తీస్తామన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా అభివృ ద్ధికి ఏం చేయాలనే అంశంపై చర్చించి నట్లు చెప్పారు. జగన్ మోహన్ రెడ్డికి అసలు డేటా సెంటర్ అంటే ఏమిటో తెలియక మాట్లాడుతున్నారని విమర్శించా రు. రాజకీయాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేశారని ఆరోపించారు. జగన్‌కు మద్యం గురించి మాట్లాడే అర్హత లేదని.. పనికి రాని



బ్రాండ్‌లు అమ్మిన ఘనత జగన్ దే అంటూ దుయ్యబట్టారు. ఏపీ సురక్ష యాప్‌ను ఇప్పటి వరకు రెండున్నర లక్షల మంది వాడుతున్నారని తెలిపారు. ప్రజలు జగన్‌ను నమ్మే పరిస్థితిలో లేరని మంత్రి అన్నారు.తిరువూరు ఘటనపై స్పందిస్తూ.. కుటుంబంలో చిన్నచిన్న గొడవలు రావడం సహజమన్నారు. అయినా ఆ విషయాన్ని ముఖ్యమంత్రి చూస్తున్నారని తెలిపారు. ఈరోజు జిల్లా అభివృద్ధి గురించి మాత్రమే మాట్లాడడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తున్నామని తెలిపారు. నిన్న కర్నూలులో జరిగిన బస్సు దుర్ఘటన చాలా దురదృష్టకరమని మంత్రి కొల్లు రవీంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.

## పవన్ కల్యాణ్‌పై కామెంట్స్..



**అమరావతి, క్రైమ్ కౌంటర్ న్యూస్ : అక్టోబర్ 25 :** కూటమి పక్షాల మధ్య, కులాల మధ్య చిచ్చుపెట్టేందుకు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వారిపై డీజీపీకి పిర్యాదు చేశారు. అంభోజి వినయ్ కుమార్ పేరుతో ఫేస్‌బుక్‌లో కరుడుగట్టిన వైసీపీ సపోర్టర్ ఫేక్ పోస్టులను

2లో

# ఏపీకి మొంథా తుఫాను ముప్పు

29వ తేదీ కూడా తుపాను తీవ్రత కనిపిస్తుంది. గంటకు 70 నుంచి 100 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచి, చెట్లునేలకూలే అవకాశం ఉంది. రాబోయే 3 రోజులు అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పరిస్థితి ఎదురైనా ఫేస్ చేయాలని ఆదేశాలొచ్చాయి. టీమ్‌లను సన్నద్ధం చేశారు. కలెక్టరేట్, , తహశీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. ఏపీలోని తీర ప్రాంత జిల్లాల్లో విద్యా సంస్థలకు 28, 29 తేదీల్లో సెలవు ప్రకటించాలని వాతావరణ శాఖ సూచించింది. దూర ప్రాంతాలకు వెళ్లే వారు ప్రయాణాలు మానుకోవాల్సిందేనట.

అటు, పొరుగు తీర రాష్ట్రం ఒడిషాలోనూ రెయిన్ అలర్ట్ కొనసాగుతోంది. ఒడిషాలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాల్లో కుండపోతకు ఛాన్సుందని చెబుతోంది. గజపతి, రాయగడ, మల్కాన్‌గిరి జిల్లాల్లో ఈదురుగాలుల బీభత్సం తప్పేలా లేదు.

# తుఫాన్ ఎఫెక్ట్..

రిజర్వాయర్ పూర్తి సామర్థ్యానికి చేరువగా నీటి నిల్వలు పెరుగుతున్నాయని, నీటిని వదిలేటప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తామని జిల్లా కలెక్టర్ శ్రీ షాన్ మోహన్ పవన్ కల్యాన్ దృష్టికి తీసుకెళ్లారు. వరద ముంపు పరిస్థితి వస్తే నీటిపారుదల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని, పిఠాపురం, పెద్దాపురం నియోజక వర్గాల రైతులు, ప్రజలకి సమాచారం ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ సూచించారు.

# పవన్ కల్యాణ్‌పై కామెంట్స్..

పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. దీని వల్ల అధికార కూటమిలో వైషమ్యాలు తీసుకురావడంతో పాటు కులాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..

తాను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి ఎన్నడూ చేయని కామెంట్లను చేసినట్టు.. సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఆరోపించారు. ఈ పోస్టులకు సంభందించి స్క్రీన్ షాట్‌లు, లింకులను కూడా తన ఫిర్యాదులో జత చేసినట్లు తెలిపారు. ఇలాంటి పోస్టులు పెట్టిన వారిపై భారతీయ న్యాయ సంహితలో ఉన్న సెక్షన్‌లను సైతం ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు. ఈ అంశంపై తక్షణం విచారణకు ఆదేశించి ఈ ఫేక్ పోస్టుల మూలలను శోదించాలని, భాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కోరారు.

# మరో పథకం ప్రారంభించిన ఏపీ ప్రభుత్వం..

వలస కార్మికులు, విద్యార్థులకు ఈ పథకం ప్రయోజనాలు వర్తిస్తాయి. అయితే మూడేళ్లకు కలిపి రూ.590 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. విద్యార్థులకు అయితే ఏడాదికి రూ.218 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ఈ ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకం కింద.. బీమా చేయబడిన వ్యక్తి ప్రమాదంలో మరణించినా లేక శాశ్వత అంగవైకల్యం సంభవించినా అతని కుటుంబానికి 10 లక్షలు అందిస్తారు. అలాగే విదేశాల్లో ప్రమాదంలో మరణించిన వారి భౌతికకాయాన్ని స్వదేశానికి తీసుకువచ్చేందుకు, లేదా అంగవైకల్యం కలిగిన వ్యక్తిని స్వదేశానికి తీసుకుని వచ్చేందుకు ఒక సహాయకుడితో పాటుగా సాధారణ తరగతి విమాన ఛార్జీలు చెల్లిస్తారు. ప్రమాదంలో గాయపడితే ఆస్పత్రి ఖర్చుల కింద రూ.లక్ష చెల్లిస్తారు.ఒకవేళ ఈ పథకం కింద బీమా చేయించుకున్న విద్యార్థి విదేశాల్లో ప్రమాదానికి గురై చదువు కొనసాగించలేకపోతే..ఆ విద్యార్థి, అతని సహాయకుడికి స్వదేశం వచ్చేందుకు సాధారణ తరగతి విమాన ఛార్జీలు చెల్లిస్తారు. ఇక ఉద్యోగులు, వలస కార్మికులకు కూడా ఈ ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకం కింద అనేక ప్రయోజనాలు అందిస్తున్నారు. అలాగే ఈ పథకం కింద బీమా చేసుకున్న మహిళా ప్రవాసాంధ్రులకు( ఉద్యోగులు) సాధారణ ప్రసవాలకు ఆస్పత్రి ఖర్చుల కింద రూ.35 వేలు అందిస్తారు. సిజేరియన్ డెలివరీ అయితే రూ.50 వేల వరకూ చెల్లిస్తారు.

# ప్రతి కార్యకర్తకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది



**(క్రైమ్ కౌంటర్)( నాయక్) (బెల్లంకొండ)** బెల్లంకొండ మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెల్లంకొండ మండల జడ్పిటిసి సభ్యులు గాదె వెంకటరెడ్డి మండల పరిషత్ వైస్ ఎంపీపీ బూదాటి మరియదాసు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల వైస్ కన్వీనర్ పాకాల పార్టీ షేక్ మౌలాలి ఎస్ఎస్సి సెల్ మండల అధ్యక్షులు గడ్డి పర్తి చిన్నబాబురావు మన్నే సుల్తాన్ పాలెం సీనియర్ నాయకులు అక్కల కోటిరెడ్డి సీనియర్ నాయకులు మాజీ సర్పంచి మాటూరి చిట్టిబాబు గ్రామ అధ్యక్షులు జక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలం మన్నే సుల్తాన్ పాలెం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ యువజన నాయకులు మాటూరి చిన్న నాగేశ్వరరావు కుమారుడు మాటూరి జక్రియ్య ఇటీవల పిడుగుపాటుకు గురై అకాల మరణం చెందిన సంగతి తెలిసినదే. శనివారం జ్ఞాపకార్థ కార్యక్రమం సందర్భంగా బెల్లంకొండ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జడ్పిటిసి సభ్యులు గాదె వెంకటరెడ్డి వైస్ ఎంపీపీ బు దాటి మరియదాసు మండల వైస్ కన్వీనర్ పాకాల పాటి షేక్ మౌలాలి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గడ్డి పర్తి చిన్న బాబురావు సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మాటూరి చిట్టిబాబు సీనియర్ నాయకులు అక్కల కోటి రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు జక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆ కుటుంబానికి భరోసానిస్తూ ఆర్థిక సహాయాన్ని చేశారు. అంతేకాకుండా జకరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తల్లిదండ్రులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని తెలిపారు. చరవాణిలో తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన బెల్లంకొండ మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ అన్నపు రెడ్డీ నర్సిరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాటూరి జకరయ్య మరణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. తన ప్రగాఢ సానుభూతిని వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

# నేడు కోరుకొండలో జరిగే దళితుల ధర్నాను విజయవంతం చేయండి

**కుల వివక్షణ వీడాలి దళిత యువకుడికి న్యాయం జరగాలి**

**గోకవరంలో దళిత సంఘాల పిలుపు**



**గోకవరం, అక్టోబర్:25 క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** ఇటీవల గాడాలలో దళిత యువకుడిపై అమానుష దాడి జరిగిన విషయం విధితమే.సంఘటనకు సంబంధించి బాధితుడు తొమ్మిది మంది నిందితులను గుర్తించిన పోలీసులు కేవలం నలుగురిపైనే కేసు నమోదు చేసి అరెస్టు చేయడంపై దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. పోలీసుల తీరును నిరసిస్తూ ధర్నాకు పిలుపునిచ్చాయి. నేడు అనగా ఆదివారం జరుగు ధర్నాకు దళిత సంఘాలు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో దళిత సంఘాలు విలేకరుల సమావేశం నిర్వహించారు.దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ గొడవలు, తగాదాలు సహజమని కానీ ఒక వ్యక్తిని కాళ్ళతో కట్టి, కొట్టి,ఉమ్మి వేస్తూ, రక్త గాయాలు చేయడం అమానుష చర్యని నాగరిక సమాజంలో ఇంకా కులాన్ని చూస్తూ దళిత యువకుడిపై కుల వివక్ష చూపిస్తూ దూషించడం అత్యంత హేయమన చర్యని మాట్లాడారు. మా దళితులం ఎంతో కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకున్న కేవలం కులం పేరుతో మా స్థాయికి తగ్గ గౌరవం లభించడం లేదని మాట్లాడారు. కేవలం పోలీసులు తూతూ మంత్రంగా అరెస్టులు చేయడం కేసును నీరుగార్చే ప్రయత్నం చేయడం తగదని మాట్లాడారు. ఈ ఘటనపై నిరసనగా ధర్నాకు పిలుపునిచ్చామని దళితులంతా ఐక్యంగా ధర్నాలో పాల్గొని దళిత యువకుడిపై జరిగిన దాడిని ఖండించాలని భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని మాట్లాడారు.

# మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి




వ్యవస్థాపకులు మాన్య శ్రీ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ గారి ఆదేశాల మేరకు ఈ రోజు పల్నాడు జిల్లాలో ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కార వేదిక లో ఎస్సీ కార్పొరేషన్ లోన్లు వెంటనే విడుదలచేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ గారి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ అలాగే నిరుపేద కుటుంబాలుకు ప్రవేట్ హాస్పటల్లో అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా సేవలందిస్తున్న పూర్తిగా అమలు కావడం లేదని దీనివల్ల పేద ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని గౌరవ పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. %వీ౹ౠా% రాష్ట్ర అధికార ప్రతినిధి కోట సుబ్బు మాదిగ. %వీ౹ౠా% పల్నాడు జిల్లా కో కన్వీనర్ గుండాల నగేష్ మాదిగ. %వీ౹ౠా% వినుకొండ ఇంచార్జ్ పచ్చి గోళ్ళ సుధాకర్ మాదిగ %వీ౹ౠా% సీనియర్ నాయుకులు గార్లపాటి దాసు మాదిగ పాల్గొన్నారు %వీ౹ౠా% పట్టణ యువజన నాయుకులు పాలేపోగు వరుణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణి






**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** వినుకొండ పట్టణంలోని నిరాశ్రయులకు యంగ్ స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి మేడం రమేష్ జన్మదిన సందర్భంగా వారి కుమారుల సహకారంతో రైల్వేస్టేషన్,ఆర్టీసీ బస్టాండ్,శివయ్య స్తూపం సెంటర్ లతో పాటు పలు కూడలిలో శుక్రవారం రాత్రి నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణి చేసారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు పమిడిపల్లి అనిల్ రాజ్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వినుకొండ లో విపరీతంగా చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణి చేసినట్లు చెప్పారు ఈ మంచి కార్యక్రమం చేయడానికి ముందుకు వచ్చిన మేడం రమేష్ గారికి దుప్పట్లు అందుకున్న నిరాశ్రయులు ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం ఫౌండేషన్ సభ్యులు కేక్ కటింగ్ చేసి దుశాలవాతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియచేసారు. కార్యక్రమంలో రమేష్ కుమారుడు మేడం అశోక్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు మనోహర్ బాబు, జాయింట్ సెక్రటరీ కడియం సునీల్, సభ్యులు రత్నం రాజు, దూల్లిపాళ్ళ శ్రీను, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో బెల్లంకొండ అమరావతి ప్రధాన రహదారికి మహర్దశ గుంజ గంగారావు



**: క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు గౌరవ శాసనసభ్యులు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అనతి కాలంలోనే బెల్లంకొండ అమరావతి రోడ్డు నిర్మాణానికి నిధులు తీసుకొచ్చి నియోజకవర్గ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని బెల్లంకొండ మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు శనివారం అన్నారు ఎలక్షన్ కు ముందు పెదకూరపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మేము అధికారంలోకి వస్తే , అందిట్లో పెదకూరపాడు నియోజకవర్గంలో నేను గెలిస్తే రోడ్లపై కచ్చితంగా దృష్టి పెట్టి ప్రజల ప్రయాణికుల ఇబ్బంది తీరుస్తామని మాటిచ్చారు అన్నమాట ప్రకారం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లోకేష్ బాబు సహకారంతో పెదకూరపాడు నియోజకవర్గానికి 25 కోట్ల ప్రధాన రహదారికి గ్రాంటు తీసుకురాటం అభినందనీయమని గంగారావు అన్నారు మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యేగా త్వరగా రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజల అవసరాలు తీర్చవలసిందిగా కోరారు ఎమ్మెల్యే కి హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు కూటమి ప్రభుత్వానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

# ఎస్సీ కార్పొరేషన్ లోన్లు వెంటనే విడుదల చేయాలి ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు ఈ రోజు పల్నాడు జిల్లాలో ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కార వేదిక లో ఎస్సీ కార్పొరేషన్ లోన్లు వెంటనే విడుదల

చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ గారి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ అలాగే నిరుపేద కుటుంబాలుకు ప్రవేట్ హాస్పటల్లో అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు

ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా సేవలందిస్తున్న పూర్తిగా అమలు కావడం లేదని

దీనివల్ల పేద ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని గౌరవ పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కోట సుబ్బు మాదిగ. ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా కో కన్వీనర్ గుండాల నగేష్ మాదిగ. ఎమ్మార్పీఎస్ వినుకొండ ఇంచార్జ్ పచ్చి గోళ్ళ సుధాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్

సీనియర్ నాయుకులు గార్లపాటి దాసు మాదిగ పాల్గొన్నారు ఎమ్మార్పీఎస్ పట్టణ యువజన నాయుకులు పాలేపోగు వరుణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# రచ్చబండ కార్యక్రమం-మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ముటుకూరు యస్సీ మాదిగ కాలనీలో కోటి సంతకాల సేకరణ





క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి,పులిమెల మాణిక్యం.పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం,ముటుకూరు గ్రామం యస్సీ మాదిగ కాలనీలో వై.ఎస్.ఆర్.సి.పి అధ్యక్షులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి మరియు పల్నాడు జిల్లా అధ్యక్షులు శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గార్ల ఆదేశాల మేరకు రచ్చబండ కార్యక్రమం క్రిందమెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శుక్రవారం ముటుకూరు గ్రామం యస్సీ మాదిగ కాలనీ లో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మాదిగ కాలనీలో, వై.ఎస్.ఆర్.సి.పి,నాయకులు,కార్యకర్తలు,మహిళలు, అభిమానులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇండస్ట్రియల్ విజిట్ చేసిన 75 తాళ్లూరు హై స్కూల్ విద్యార్థులు







క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పల్నాడు జిల్లా పెద్దకూరపాడు మండలం 75త్యాళ్ళూరు పీఎం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 80 మంది విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్లో భాగంగా అమరావతిలోని మహీంద్రా ట్రాక్టర్ షో రూంను సందర్శించారు.షోరూం మేనేజర్ విద్యార్థులకు ఆటోమొబైల్ డెవలప్,వెహికల్ మెకానిజం గురించి వివరించారు. విద్యార్థులు వీటిని చాలా ఆసక్తికరం గా విన్నారు. భవిష్యత్తులో ఇలాంటి విజిట్స్ కు తమ సహకారం ఉంటుందని షోరూం యాజమాన్యం తెలియజేశారు.ఈ ఇండస్ట్రియల్ విజిట్ లో ఒకేషనల్ ఆటోమోటివ్ టీచర్ ఎన్.సునీత,ఒకేషనల్ బ్యాంకింగ్ టీచర్ ఖానిదా,పీడి శ్రీరామకృష్ణ పాల్గొన్నారు.ఇలాంటి ఇండస్ట్రియల్ విజిట్లు వలన విద్యార్థులకు ప్రాక్టికల్ ఎక్స్పీరియన్స్ తోపాటు,సబ్జెక్టు మీద అవగాహన కలుగుతుందని ఒకేషనల్ టీచర్స్ ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఇన్చార్జి హెచ్ఎం ఖలీలుల్లా బయాలజీ ఉపాధ్యాయుడు విజయ భాస్కర్ రెడ్డి పర్యవేక్షించారు.లెవెల్ 1%డ% లెవెల్ 2 కు చెందిన 80 మంది విద్యార్థులు ఈ విజిట్లో పాల్గొన్నారు.

# నాగుల చవితి సందర్భంగా గుగ్గిలం వారి పుట్టలో భక్తుల రద్దీ

## జలమయమైన పుట్టలోనూ మొక్కులు తీర్చుకున్న భక్తులు





చీరాల క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నంచీరాల, బాపట్ల జిల్లా:పట్టణంలోని జోహార్‌నగర్ %–% విజిలిపేట మధ్యలో గల ప్రసిద్ధ గుగ్గిలం వారి పుట్టతోటలో నాగుల చవితి సందర్భంగా భక్తుల సందడి వెల్లివిరిసింది. ఉదయం తొందరగానే భక్తులు కుటుంబ సమేతంగా పుట్టకు తరలివచ్చి నాగేంద్ర స్వామిని దర్శించుకున్నారు. గత మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా పుట్టతోట మొత్తం నీటితో నిండిపోయినా, భక్తుల ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. జలమయమైన పుట్టలోకే దిగుతూ పాలు సమర్పించి, నాగేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. పుట్ట పరిసరాల్లో “ఓం నమః శివాయ”, “నాగేంద్రాయ నమః” అంటూ భక్తి నినాదాలు మార్మోగాయి.

వర్షం కారణంగా కొంత అసౌకర్యం ఎదురైనప్పటికీ, భక్తులు భక్తి పరవశంతో మొక్కులు తీర్చుకున్నారు. స్థానికు

# వర్షాలకు దెబ్బతిన్న వేరుశనగ పంటలు - రైతులకు నష్టపరిహారం ఇవ్వాలంటూ డిమాండ్



చీరాల, క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం:తోటవారిపాలెం, కావూరు, వారి పాలెం పంచాయితీల పరిధిలో సాగు చేసిన వేరుశనగ పంట పొలాలను చీరాల వైఎస్సార్ రైతు విభాగం అధ్యక్షులు కావూరి రమణారెడ్డి గారు ఈరోజు పరిశీలించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వేరుశనగ పంట పొలాలు నీట మునిగి తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు. ఒక్కో ఎకరాకు రైతులు సుమారు ?50,000 వరకు ఖర్చు పెట్టారని, ఇప్పుడు ఆ పంటలు పూర్తిగా నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ అధికారులు తక్షణమే పొలాలను సందర్శించి నష్టాన్ని అంచనా వేయాలని, ప్రభుత్వం నుంచి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కావూరి రమణారెడ్డి గారు కోరారు.ఈ పరిశీలన కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు పాల్గొని తమ సమస్యలను వివరించారు. వర్షాల ప్రభావంతో పంటలు కోల్పోయిన రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని వారు తెలిపారు.

# ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కు ధన్యవాదాలు తెలిపిన అచ్చంపేట నాయకులు



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కృషితో అమరావతి – బెల్లంకొండ రహదారి నిర్మాణానికి 25 కోట్ల రూపాయలు నిధులు విడుదల.నిధులు విడుదుల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేష్ కి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి ప్రజల కొరకు నిధులు మంజూరు చేయించిన పెదకూరపాడు నియోజకవర్గ ప్రజల మనిషి నిరంతర కృషివలుడు భాష్యం ప్రవీణ్ కి ప్రత్యేక మరియు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రతినిధులు

# అయ్యప్ప స్వాముల పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కంబాల..

## పడి పూజకు 25,000 వేలు రూపాయలు విరాళం..



గోకవరం సెప్టెంబర్ 25: క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కోరుకొండ మండలం కాపవరం గ్రామంలోని రామాలయం వద్ద శుక్రవారం రాత్రి నిర్వహించిన అయ్యప్ప స్వాముల భారీ పడి పూజ కార్యక్రమానికి

విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. తొలిత అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు కంబాల శ్రీనివాసరావుని పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పడిపూజ కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు 25,000 వేలు రూపాయలు విరాళం అందజేశారు. అలాగే అయ్యప్ప స్వామికి అభిషేకం నిర్వహించిన పలువురు స్వాములకు 5,000 వేలు రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. మూడు నియోజకవర్గల్లో దేవాలయాల అభివృద్ధికి, విద్య, వైద్య, ఆర్థిక పరంగా కోట్ల రూపాయల ఖర్చు చేయడం జరిగిందన్నారు. రామసేన సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కి పాలాభిషేకం



బెల్లంకొండ :( క్రైమ్ కౌంటర్) (నాయక్)చంద్రాజుపాలెం గ్రామంలో శనివారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారుకూటమి ప్రభుత్వం దయవల్ల మన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ దయవల్ల అమరావతి బెల్లంకొండ రోడ్డు కు 25 కోట్లు మంజూరు కావడం తో హర్షం వ్యక్తం చేసిన చంద్రాజుపాలెం గ్రామ ప్రజలు మండల బి సి సెల్ అధ్యక్షుడు గుంజా గంగారావు తెలిపారుఈ సందర్భంగా ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ఒర్సు రామారావు ఏసుపాథం నితీష్ వెంకటగిరి మణికంఠ రాంబాబు నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## జూనియర్ కోడెలా దీవెనలు అందుకున్న చిన్నారులు





: క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా: ఎలమంద గ్రామంలో చిన్నారులు దీవించిన జూనియర్ కోడెలా . నరసరావుపేట నియోజకవర్గం ఎలమంద గ్రామంలో మానుకొండ సుబ్బారావు శ్రీమతి నాగేంద్రమ్మ మనవరాళ్ళు శాన్విక ,కేతనశ్రీ ల నూతన వస్త్ర బహుకరణ వేడుకల్లో శనివారం పాల్గొన్నారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడెల శివరాం అలియాస్ జూనియర్ కోడెల ఈ సందర్భంగా ఆ చిన్నారులకు తన ఆశీర్వాదాలు అందజేశారు . కలకాలం వర్ధిల్లాలని హృదయపూర్వకంగా దీవించారు . ఈ కార్యక్రమంలో బంధువులు తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ బాబు కు పెదకూరపాడు నియోజకవర్గం రుణపడి ఉంటుంది ఎమ్మెల్యే భాష్యం



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** కూటమి ప్రభుత్వానికి పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటారని నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ శనివారం అన్నారు నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి ప్రభుత్వానికి ప్రజలు నీరాజనం పడుతున్నారు నియోజకవర్గం అంతా కలుపుతూ పోయే ప్రధాన రహదారి బెల్లంకొండ అమరావతి కూటమి ప్రభుత్వం మంజూరు చేయటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు ముఖ్యంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తన శ్రేయ శక్తుల కృషిచేసి చంద్రబాబు దృష్టికి సమస్యను తీసుకెళ్లారు వెంటనే స్పందించిన అధిష్టానం రోడ్డు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే చెప్పారు రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు

## కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది జూనియర్ కోడెల





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** కష్టకాలంలో, ఆపద సమయంలో తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి జూనియర్ కోడెల శనివారం అన్నారు నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామంలో రొంపిచర్ల మండలం తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మంజుల ఆంజనేయులు మృతి చెందడంతో ఆయన గృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు పార్టీ అండగా ఉంటుందని శివరాం తోడుగా ఉంటాడని భరోసా కల్పించారు

## తొలగించిన చర్మకారుల పెన్షన్లు, డప్పు కళాకారుల పెన్షనలను మంజూరు చేయాలి కలెక్టర్ కు అర్జీ సమర్పించిన పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్



**క్రైం కౌంటర్ పల్నాడు** కలెక్టరేట్ లో నాలుగవ శనివారం ఎస్సీ ఎస్టీల కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ ను కలిసి అర్జీ సమర్పించడం జరిగింది అని పల్నాడు జిల్లా యస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్ శనివారం మీడియా ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా యస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్ర శేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దళితులపై కక్ష సాధింపు ధోరణిలో గత ప్రభుత్వంలో మంజూరైనా చర్మకారుల పెన్షన్లు, డప్పు కళాకారుల పెన్షనలను తొలగిస్తుందని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దళితులపై దాడులు ఎక్కువైనయని, దళిత మహిళలపై అత్యాచారాలు ఎక్కువైనయని అన్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం రెడ్బ్బుక్ పాలనకు స్వస్తి చెప్పి అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో రొంపిచర్ల మండల యస్సి సెల్ అధ్యక్షులు గుండాల వెంకటేష్, వినుకొండ పట్టణ యస్ సి సెల్ అధ్యక్షులు రెడ్డీబోయిన ప్రవీణ్, శవాల్యపురం మండల యస్ సి సెల్ అధ్యక్షులు ధార మోషే, శావాళ్యపురం మండల ఉపాధ్యక్షులు కాల్పుకూరి వినోద్, కారంపూడి మండల యస్ సి సెల్ కార్యదర్శి పేతురు తదితరులు పాల్గొన్నారు

## జూనియర్ కోడెలా ఆశీర్వాదాలు అందుకున్న వధూవరులు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** నిన్న శనివారం యామిని వారి రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న యువనేత కోడెల శివరామ్ .సత్తెనపల్లి నియోజకవర్గంలో నకరికల్లు మండలం కండ్లగుంట గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు యామిని రామాంజనేయులు, సామ్రాజ్యం ల కుమారుడు సుధాకర్, శ్రీ చందన ల రిసెప్షన్ కి హాజరై నూతన వధూవరులకు తన ఆశీర్వాదాలు అందజేశారు . తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్. కలకాలం నిండా నూరేళ్ల వర్ధిల్లాలని ఆయన హృదయపూర్వకంగా వధూవరులను దీవించారు

## రైలులో 21 కేజీల గంజాయి పట్టివేత బాపట్ల రైల్వే స్టేషన్‌లో ఎస్‌బీ, జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ సంయుక్త దాడి





**చీరాల క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం:**బాపట్ల రైల్వే స్టేషన్‌లో పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలలో భారీ మొత్తంలో గంజాయి స్వాధీనం అయ్యింది. బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కఠిన చర్యలలో భాగంగా శనివారం మధ్యాహ్నం 3:30 గంటలకు 17479 పూరీ%–%తిరుపతి ట్రైన్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో బాపట్ల ఎస్‌బీ సీఐ రాంబాబు, ఎస్సై రవి, చీరాల వన్ టౌన్ ఎస్సై రాజ్యలక్ష్మి, ఉమెన్ పీసీ సునీత, జీఆర్‌పీ ఎస్సై సరస్వతి, ఉమెన్ పీసీలు స్వప్న, పావని, ఆర్‌పీఎఫ్ ఎస్సై ఎస్.యమ్.కె. రెడ్డి, చీరాల జీఆర్‌పీ ఎస్సై కొండయ్య, డాగ్ స్క్వాడ్ టీం ఇన్‌చార్జ్ కోటేశ్వరరావు, డాగ్ చెర్రీ, ఈగల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

తనిఖీల సమయంలో ట్రైన్‌లో అనుమానాస్పద బ్యాగులను పరిశీలించగా 21 కిలోల గంజాయి లభించింది. పోలీసులు వాటిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. మాదకద్రవ్యాల రవాణాలో నిమగ్నమై ఉన్న వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

## రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్




**క్రైం కౌంటర్ కారంపూడి రిపోర్టర్ దివాకర్** రక్తదానం చేయండి ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడండి అని తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. రెడ్ క్రాస్ బ్లడ్ డొనేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం కారంపూడి పట్టణంలో ఉన్న స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో 60 మంది అధికారులు బ్లడ్ డొనేషన్ చేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో అన్ని మండలాల కన్నా.. కారంపూడి మండలంలో అధికారులు ఎక్కువమంది బ్లడ్ డొనేషన్ చేయడంలో కారంపూడి మొదటి స్థానంలో ఉన్నట్లు ఆయన తెలిపారు.మండలంలోని అధికారులు సహకరించి అందరూ ముందుకు రావడంతో ఈ కార్యక్రమన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంట శ్రీనివాస్ రెడ్డి మండలంలోని వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జాన్స్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం స్పెల్ బీ కాంపిటీషన్




**క్రైం కౌంటర్ కారంపూడి** మండలంలోనీ స్థానిక సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో స్పెల్ బీ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కాంపిటీషన్లో విద్యార్థులు ఐదవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు. నాలుగు గ్రూపులు రెడ్ గ్రూప్ విద్యార్థులు, బ్లూ గ్రూప్ విద్యార్థులు,గ్రీన్ గ్రూప్ విద్యార్థులు,ఎల్లో గ్రూప్ విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు.కాంపిటీషన్లో భాగంగా మొదట రౌండ్ రెండో రౌండ్ లో అందరికీ సమానంగా ఉన్నారు. మూడో రౌండ్లో తక్కువ స్కోరుతో ఎల్లో గ్రూప్ విద్యార్థులు ఉండగా నాలుగు రౌండ్ 5 రౌండ్లో ఎల్లో గ్రూప్ విద్యార్థులు విజయాన్ని కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ రెవరెండ్, అనిల్ కుమార్ హాజరయ్యారు. ఇలాంటి కాంపిటీషన్లో విజయం సాధించిన ప్రతి విద్యార్థికి ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ సిస్టర్ బినోమా విద్యార్థులు పోటీ తత్వంలో ఇంకా మెరుగైన విద్యను అందించడంలో మా సెయింట్ జోన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ముందుంటుంది తెలియపరిచారు. ప్రతిభన

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రచ్చబండ చీరాల మండలంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఘనంగా ప్రారంభం

**చీరాల క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం:**ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రజా ఉద్యమం “రచ్చబండ” కార్యక్రమం చీరాల మండలంలో ఘనంగా ప్రారంభమైంది. శనివారం సాల్మన్ సెంటర్ పంచాయతీ పరిధిలో గుంటూరు వెంకట సుబ్బారావు గృహం సమీపంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %–% “ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వడం అంటే పేద ప్రజల విద్యా హక్కును హరించడం వంటిదే. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుంది. పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య అందించడమే మా ధ్యేయం” అని పేర్కొన్నారు. అలాగే ఆయన ప్రభుత్వం మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తూ, “ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో వైద్య, విద్య రంగాలను ప్రైవేటీకరణ దిశగా నడిపిస్తోంది. ఈ కోటి సంతకాల సేకరణ ద్వారా ప్రజల గళాన్ని ప్రభుత్వానికి వినిపించడమే మా లక్ష్యం” అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు, యువజన విభాగ నాయకులు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలు ఉత్సాహంగా తమ సంతకాలు చేసి ప్రభుత్వ ప్రైవేటీకరణ నిర్ణయాలకు వ్యతిరేకంగా మద్దతు తెలిపారు. చీరాల మండలంలోని పలు గ్రామాల్లో, ముఖ్యంగా దైవంగా పులి పంచాయతీలో కూడా “రచ్చబండ” కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకునే క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ ప్రజా ఉద్యమం చీరాల మండలవ్యాప్తంగా వేడెక్కింది.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jaganaanna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.